
బలి కోరిన వజ్రాలు
అడపా చిరంజీవి

# బలి కోరిన వజ్రాలు


రచన

**అడపా చిరంజీవి**

9989043117

8309007803



© సర్వహక్కులు రచయితవి



ప్రథమ ముద్రణ: జూలై, 2020

e-book (kinige.com): జూలై, 2020

వెల: రూ. 60/-

కవర్ డిజైన్, బుక్ వర్క్: **ముమ్మడి హరి ప్రసాద్**

7680808811





**శ్రీకృష్ణదేవరాయ పబ్లికేషన్స్,**

302, శ్రీసాయి నివాస్, ప్లాట్ నెం. 4,

ఎల్.ఐ.సి. కాలనీ, శ్రీనగర్ కాలనీ పోస్ట్,

హైద్రాబాద్-73.

# బలి కోరిన వజ్రాలు

సెంట్రల్ జైలు మెయిన్ గేటులో కలిసిపోయి వున్న చిన్న తలుపు తెరుచుకుంది. అందులోంచి బయటికి వచ్చాడు మోహన్.

ఒళ్లు విరుచుకుంటూ తల పైకెత్తి చూశాడు అతడు.

పక్షులు స్వేచ్ఛగా ఎగురుతున్నాయి.

ఈరోజు నుంచి తను కూడ ఓ పక్షే! కాదు.. పక్షిరాజు! రెండేళ్ల తర్వాత తనకి స్వేచ్ఛ లభించింది. ఇక ఎప్పటికీ ఈ ఇనుప తలుపులు దాటి తను వెళ్ళకూడదు. స్వేచ్ఛను హరించే ఈ జైలును ద్వేషించాలి. ఇంకెప్పుడూ దొంగతనం చెయ్యకూడదు!

"ఇంకెప్పుడూ దొంగతనం చెయ్యకూడదు! చెయ్యకూడదు! చెయ్యకూడదు!" మనసులోని మాటకు బలం చేకూరడానికి ఆ మాటను పదే పదే పలికాడు.

చల్లని ఆ సాయంత్రపు వేళ చెట్లగాలి ఆహ్లాదకరంగా వీస్తున్నది.

చేతులు వూపుతూ తనలో తను మాట్లాడుకుంటున్న మోహన్, ఎదురుగా వంద గజాల దూరంలో ఓ రావిచెట్టు కింద నిలబడి ఉన్న ఒక అమ్మాయిని చూసి, అప్రయత్నంగా అటువైపు నడిచాడు.

ఆమె అందం అతణ్ణి ఆశ్చర్యచకితుణ్ణి చేసింది. సన్నని నాజూకైన శరీర సౌష్టవం, బంగారు ఛాయ, మంత్రముగ్ధుల్ని చేసే ముఖవర్చస్సు, తేనెరంగు కళ్లలో నీలి నీడలు, కొనదేలిన ముక్కు, కవ్వించే పెదవులు.

ఇరవై ఏళ్ల ప్రాయంలో వున్న ఆమె అందాన్ని చూసి, ఆ సుందరాంగిని సమీపించిన విషయం కూడ మరచిపోయి మంత్రబద్ధుడిలా నిలబడిపోయాడు పాతికేళ్ల ఆ యువకుడు.

బ్లూ కలర్ టైట్ పంజాబీ డ్రెస్ ధరించిన ఆ అమ్మాయి, "చిటారు కొమ్మన మిఠాయి పొట్లం!" అన్నది పక్క చూపులు చూస్తూ.

మోహన్ ఉలిక్కిపడ్డాడు. వెంటనే తేరుకుని "చెట్టుమీద దెయ్యం, నాకేం భయం!" అన్నాడు.

ఆమె చిన్నగా నవ్వి అతడివైపు చూసింది. సమ్మోహనంగా వున్న ఆ నవ్వును తన్మయంగా చూసి "పోదామా?" అన్నాడు.

ఆమె మౌనంగా తల వూపింది.

గ్రద్ద కళ్లతో చుట్టూ ఓసారి పరికించి చూశాడు అతడు. అనుమానాస్పదంగా ఏమీ కనిపించకపోయేసరికి, "వెళదాం..." అన్నాడు.

ఆ ఇద్దరూ ఓ ఆటో ఎక్కారు. మలుపు తిరిగి వేగంగా వెళుతున్నదది. ఆ అమ్మాయి ఆటోవాడికి అడ్రస్ చెప్పింది.

అరగంట తర్వాత, పూరికొంపలకు ప్రసిద్ధి చెందిన ఓ కాలనీలో ఆగిందా ఆటో.

ఆటోవాలాకి డబ్బులిచ్చి ఆమె వెనుక నడిచాడు అతడు.

ఆ పూరిళ్ల మధ్య వున్న ఓ చిన్న రేకుల గది తాళం తీసి, తలుపు తోసింది. లోపల అడుగుపెట్టగానే అతనికి అర్థమైంది. ఈ నరకకూపంలో ఎక్కువసేపు

తను ఉండలేనని.

"ఓ మైగాడ్!" అన్నాడు మోహన్. "ఇక్కడ ఎలా ఉండగలుగుతున్నారు?"

"నిరుపేదల బ్రతుకులు ఇంతే! రెండేళ్లుగా అలవాటైపోయింది..." అన్నదామె నిర్లిప్తంగా.

"సరే... రేపు ఉదయమే ఇక్కడనుంచి వెళ్ళిపోదాం!"

"సరే... మీరు స్నానం చేసి రండి. ఈలోగా వంట చేస్తాను" అంటూ అతడికి టవల్ అందించింది.

స్నానం చేసి వచ్చి, విప్పిన దుస్తులే వేసుకుని ముక్కాలి పీట మీద కూర్చున్నాడు మోహన్.

ఆమె ఓ పక్కగా కూర్చుని బోన్సాయ్ గ్యాస్ స్టవ్ మీద వంట చేస్తున్నది.

ఆ ఇద్దరూ ఒక్కమాట కూడ మాట్లాడుకోలేదు. మౌనంగా భోజనాలు చేశారు. అతడు చెయ్యి కడుక్కుని వచ్చి టవల్‌తో తుడుచుకుంటూ "గుత్తి వంకాయ కూర అమృతంలా వుంది. ఈ రాత్రి ఇక్కడ నిద్ర పట్టకపోయినా పర్వాలేదు" అన్నాడు తృప్తిగా.

ఆమె పెద్దగా నవ్వి, అతడు చూసేసరికి నవ్వు ఆపేసింది.

కాసేపటి తర్వాత ఆమె ఏదో అడగబోయింది.

"వద్దు... ఇక్కడేమీ మాట్లాడవద్దు. ఎంత జాగ్రత్త తీసుకుంటే మనకంత క్షేమం. ప్రమాదాలు పొంచి ఉంటాయి!" నోటిమీద వేలుంచి సైగ చేశాడు మోహన్.

* * *

ఉదయం ఇద్దరూ బయలుదేరారు. ఆమె చేతిలో ఓ బట్టల బ్యాగ్ వున్నది.

రోడ్డు ఇంకా కాస్త దూరంలో ఉండగానే, ఆ రోడ్డుకి రెండోవైపు ఆగి వున్న మారుతీ సుజుకి బ్లాక్ కారుని చూడగానే మోహన్ ఠక్కున ఆగిపోయాడు.

అతడివైపు ప్రశ్నార్థకంగా చూసిందామె.

"కాలనీలోంచి మరో దారి వుందా?" అని అడిగాడు.

"లేదు. మిగతా అన్నివైపులా తుప్పలు వున్నాయి... ఏమైంది?"

"ఏమీ లేదు, పద..."

ఇద్దరూ రోడ్డుమీదకి వచ్చి నిలబడ్డారు.

పాంటు జేబులోంచి గోల్డ్ ఫ్లేక్ సిగరెట్ పాకెట్ తీసి, ఓ సిగరెట్‌ని పెదవుల మధ్య అతికించాడు మోహన్.

సిగరెట్ వెలిగిస్తూ లైటర్ మంటలోంచి మారుతీ సుజుకీని గమనించాడు అతడు.

ఆ కారులో నలుగురు ఉన్నారు. ముదర ముఖాల్లాగే ఉన్నాయి.

రోడ్డు మీద వేగంగా వెళుతున్న రెండు కార్ల వెనక ఖాళీ ఆటో కనిపించేసరికి చెయ్యి చూపించాడు మోహన్.

ఆటో ఆగగానే ఇద్దరూ ఎక్కారు.

సిగరెట్ దమ్ము లాగి వదులుతూ యధాలాపంగా రియర్ వ్యూ మిర్రర్‌ని గమనించాడు అతడు.

మారుతీ సుజుకీ ఆటో వెనకే వస్తున్నది. సందేహం లేదు. తమనెవరో వెంటాడుతున్నారని అతడికి అర్థమైంది.

ఆటో మలుపులు తిరుగుతున్నా వదలకుండా వెంటాడుతున్నాదా బ్లాక్ మారుతీ.

సికింద్రాబాద్ స్టేషన్ దగ్గర ఆటో దిగి, రైల్వే స్టేషన్ ఎదురుగా ఓ ఇరుకు సందులో వున్న చిన్న లాడ్జి మెట్లు ఎక్కారు వాళ్లు.

అరుగు మీద టేబుల్ వేసుకున్న రిసెప్షన్ బాయ్‌తో మాట్లాడి, సింగిల్ రూమ్‌కి డబ్బు కట్టాడు మోహన్.

మూడో అంతస్థులో వున్న గదిలోకి వెళ్ళగానే తలుపు గెడ పెట్టాడు అతడు.

కిటికీ తెరచి, లాడ్జి ఎంట్రన్స్ వైపు చూశాడు. కారులో కనిపించిన వారిలో రెండు మఖాలు లాడ్జి ఎదురుగా వున్న ఓ ఇంటి అరుగు మీద కూర్చుని వున్నాయి.

వెనుకవైపుకి వున్న రెండో కిటికీని తెరిచాడు అతడు. అక్కడ కూడ రెండు ముఖాలు కనిపించాయి. ఎత్తయిన గోడని ఆనుకుని నిలబడిన వాళ్ళిద్దరూ తలలు దగ్గరికి చేర్చుకుని మాట్లాడుకుంటున్నారు.

"ఏదైనా సమస్య ఉన్నదా?" అని ప్రశ్నార్థకంగా చూసిందా అందాలరాణి.

"సమస్య కాదు, ప్రమాదం ఉన్నది!" అన్నాడు చిన్నగా నవ్వి. అసలు విషయం చెప్పాడు.

ఆమె చిత్రంగా చూసింది. "ప్రమాదం అంటున్నావు... అయినా ఎలా నవ్వగలుగుతున్నావు?"

పెదవి విరిచి "అలవాటైపోయింది!" అన్నాడు.

"అర్థం కాలేదు..."

"తర్వాత నీకే అర్థమౌతుందిలే!" అంటూ హేండిల్ విరిగిపోయిన చెక్క కుర్చీలో కూర్చుంటూ సైగ చేశాడు.

ఎదురుగా వున్న మరో కుర్చీలో ఆమె కూర్చుంటూ అతడివైపు ఆశ్చర్యంగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bali+Korina+Vajralu**

* * *